క్లుప్తంగా

వాహనాల తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

జి.సిగడాం: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. శ్రీకాకళం – విజయనగరం జిల్లాల సరిహద్దులోని ఉల్లివలస కూడలి వద్ద శనివారం వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక ఏఎస్‌ఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



గేదెలపేట పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఉమామహేశ్వరరావు

జి.సిగడాం: నక్కపేట, గేదెలపేట పోలింగ్ కేంద్రాలను మండల ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉమామహేశ్వరరావు శనివారం తనిఖీ చేశారు. ఎన్నికల నియామవళిపై ప్రత్యేక నిఘా వేయాలని గ్రామస్థాయి అధికారులకు సూచించారు. గ్రామస్థాయి సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలన్నారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

31 మంది వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలతో వలంటీర్లు

ఎచ్చెర్ల: మండలంలోని ధర్మవరం గ్రామంలో 31 మంది వలంటీర్లు శనివారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మరింతగా చేరువై ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా గొర్లె కిరణ్‌కుమార్‌ను గెలిపించుకుంటామన్నారు. సర్పంచ్ అల్లు కన్నబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు బగ్గు వెంకటరావు, జల్లు లక్ష్మణ, రుప్ప కృష్ణ, కుప్పిలి సూర్యనారాయణ, ఎండ రాంబాబు, రుప్ప భాస్కరరావు, అరసవల్లి రామారావు, ఆనంద్, వలంటీర్లు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



పూజలందుకున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: మొండేటివీధిలోని వెంకటేశ్వర స్వామికి శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అలంకరణ జరిగాయి. అర్చకులు పట్నాల రామకృష్ణ శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, అష్టోత్తరశతనామాలచే భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. సామూహిక విష్ణు సహస్ర నామ పారాయణలు జరిగాయి.

ముగిసిన చండీయాగం



సంతోషిమాతకు సహస్ర ఘటాభిషేకాలు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని సంతోషిమాత దేవాలయంలో చండీయాగ సహిత సహస్ర ఘటాభిషేకం, పంచాయతన యాగ మహోత్సవాలు పూర్ణాహుతితో శనివారం ఘనంగా ముగిశాయి. అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో మూడు రోజులు జరిగిన ఈ కార్యక్రమంలో చివరి రోజున అమ్మవారికి సమస్త నదీ జలాలతో సహస్ర ఘటాభిషేకం, పళ్లరసాలతో పంచోదకములు, పాలు, తేనె, నెయ్యి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు జరిగాయి. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. కాలభైరవ పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ, కార్యనిర్వాహణాధికారి ఎం.సుకన్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కూటమి కుట్రలను తిప్పికొట్టండి

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ప్రజలను అడ్డగోలుగా దొచుకునేందుకు ఏర్పడిన కుతంత్రాల కుటమిని తిప్పికొట్టాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని కొండములగాం, జే.ఆర్.పురం, రావాడ గ్రామాల్లోని శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజాసంక్షేమ పాలన కావాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలన్నారు. కూటమి అంటూ బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు గ్రామాల్లో గత రెండు రోజులగా తిరుగుతున్నారని, వారి మాటలు నమ్మవద్దన్నారు. మరలా ఎన్నికలకు నెల రోజుల ముందే కనబడతారన్నారు. నిత్యం ప్రజలతో మమేకమైన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి పట్టం కడితే ప్రజాపాలన అందిస్తామన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ పాల్గొన్నారు.



జి.సిగడాం: మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ పరిమళ



గార: కరపత్రాలను అందజేస్తున్న నాయకులు



శ్రీకాకుళం రూరల్: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం రూరల్: ఇంటింటా ప్రచారంలో గజలక్ష్మి తదితరులు

కిరణ్‌కుమార్‌ను గెలిపించండి

జి.సిగడాం: ఎచ్చెర్ల నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కుమార్‌ను గెలిపించాలని రణస్థలం మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ, ఎంపీపీ మీసాల సత్యవతి అన్నారు. మండలంలోని నిద్దాం గ్రామంలో మహిళలతో కలిసి శనివారం విలేకరులతో మాట్లాడారు. జగనన్న అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఆసరా, చేయూత, డ్వాక్రా రుణమాఫీ, అమ్మ ఒడి వంటి సంక్షేమ పథకాలను నేరుగా బ్యాంక్ ఖాతాలకే జమ చేశారని వెల్లడించారు. మహిళలందరూ జగనన్నను సీఎం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వైస్ ఎంపీపీ మీసాల సాధ్వీమణి, జి.సిగడాం, రణస్థలం మండల మహిళా కన్వీనర్లు కంది రమాదేవి, గురాన మానస, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాన ప్రమీల, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపిద్దాం

గార: వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రీకాకుళం నియోజకవర్గ ఎస్సీసెల్ నాయకులు కోరారు. శ్రీకూర్మం పంచాయతీ చింతువలస, గోరువానిపేట గ్రామాల్లో శనివారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పొన్నాడ రుషి, ముంజేటి కృష్ణమూర్తి, కల్లేపల్లి రాంగోపాల్, ముఖ్యనాయకులు ఓటర్లను కలిసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఎస్సీలతో పాటు అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. అవినీతి లేని పాలన అందివ్వడం జరిగింది. ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసే ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీనేనన్నారు. ఎమ్మెల్యేగా ధర్మాన ప్రసాదరావు, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీకూర్మం సర్పంచ్ గోరు అనిత, ఎంపీటీసీ సభ్యురాలు మునెమ్మ, రజని, రానా రామారావు, రానా శ్రీను, గురయ్య, నీలం, మెరక సూర్యనారాయణ, లోపింటి చిట్టిబాబు, త్రినాథ్, నల్లపిల్లి భాను, కొమ్ము గురువులు, చింతల గడ్డెయ్య ఉన్నారు.



రణస్థలం: జే.ఆర్.పురం ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

శ్రీకాకుళం రూరల్: ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ యువ నాయకులు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు కోరారు. సింగుపురం, నైరా గ్రామాల్లో పర్యటించి ఉపాధి వేతనదారులతో మమేకమయ్యారు. ప్రభుత్వం అమలు చేసి నవరత్నాలతో చేకూరిన లబ్ధిని వివరించి ఓటును అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా ధర్మాన ప్రసాదరావు, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు అంబటి శ్రీనివాసరావు, రుప్ప దివ్య, చిట్టి రవికుమార్, రుప్ప అప్పలసూరి, చంద్రమౌళి, నీలకంఠం పాల్గొన్నారు.

ధర్మానను ఆశీర్వదించండి

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం ఎమ్మెల్యేగా తన భర్త ధర్మాన ప్రసాదరావు పోటీ చేస్తున్నారని.. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని ఆయన సతీమణి గజలక్ష్మి కోరారు. కరజాడ గ్రామంలో శనివారం రాత్రి ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పీఏసీఎస్ నాయకులు గుండ క్రిష్ణ, ఎంపీపీ అంబటి నిర్మలా, జెడ్పీటీసీ సభ్యురాలు రుప్పదివ్య పాల్గొన్నారు.

నడవడిక బాగోకపోతే నగర బహిష్కరణ

- రౌడీ షీటర్లకు సీఐ ఉమామహేశ్వరరావు హెచ్చరిక



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ ఉమామహేశ్వరరావు

శ్రీకాకుళం క్రైమ్: ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయ నాయకుల అండ చూసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, నడవడిక బాగోకపోయినా నగర బహిష్కరణ తప్పదని సీఐ గుండుమోను ఉమామహేశ్వరరావు రౌడీషీటర్లను హెచ్చరించారు. నగరంలోని రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న 36 మంది రౌడీషీటర్లను సీఐ ఉమామహేశ్వరరావు శనివారం ఉదయం స్టేషన్‌కు పిలిపించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ దందాలు, కబ్జాలు, రాజకీయ నాయకులు, రియల్టర్లు, వ్యాపారవేత్తలతో లాబీయింగ్, క్రికెట్ ఐపీఎల్ బెట్టింగ్, గొడవలు, దొమ్మీలు, దాడుల్లో పాల్గొంటున్నట్లు సమాచారం వస్తే కేసులు బుక్ చేస్తామన్నారు. దీంతో జీవితకాలం రౌడీషీటర్లగానే ఉండిపోవాల్సి వస్తుందన్నారు. తానొచ్చిన మూడు నెలల్లో అందరి నడవడిక బాగుందని.. ఎన్నికలు జరిగి ఫలితాలు వెలువడేంతవరకు సత్ప్రవర్తనతో ఉంటే ఉన్నతాధికారులతో మాట్లాడి రౌడీషీట్లు ఎత్తివేసేందుకు కృషిచేస్తామన్నారు. సమాజానికి, ప్రజలకు మీ వలన ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదని, భార్యాపిల్లలతో హాయిగా ఉండాలని హితవు పలికారు. అనంతరం విలేకరులతో సీఐ మాట్లాడుతూ.. ప్రస్తుతం నగరం ప్రశాంతంగా ఉందన్నారు. తాజాగా కొన్నావీధిలో రాత్రిపూట విధుల్లో ఉన్న హెడ్‌కానిస్టేబుల్ కనకరాజుపై జరిగిన దాడియత్నంలో మెండ నారాయణ, అతని సోదరుడు దేవీప్రసాద్‌లపై రౌడీషీట్ తెరిచామన్నారు. నారాయణపై 2016కు ముందు రౌడీషీట్ ఉండి తర్వాత ఎత్తివేసినట్లు సీఐ చెప్పారు. అవగాహన సదస్సులో ఎస్సైలు హరికృష్ణ, శ్యామలరావు, క్రైమ్‌కానిస్టేబుల్ వెంకటేషు, రైటర్ సింహాచలం, శేషునాయుడు ఉన్నారు.

85 ఏళ్లు దాటిన వారికే పోస్టల్ బ్యాలెట్ ఓటు



మాట్లాడుతున్న ఆర్డీవో రంగయ్య

శ్రీకాకుళం రూరల్: రానున్న ఎన్నికల్లో 85 సంవత్సరాలు దాటిన వారికి మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ఓటు ఇచ్చే అవకాశం ఉందని శ్రీకాకుళం ఆర్డీవో రంగయ్య తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన పలు రాజకీయ పార్టీలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఎల్‌వోలు చేసిన సర్వే ప్రకారం ఈ నెల 14, 15, 16 తేదీల్లో ఫారం 12డీ దరఖాస్తులను 85 సంవత్సరాలు దాటిన వారికి అందిస్తామన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను 18, 19, 20, 21, 22 తేదీల్లో తీసుకుంటామన్నారు. పూర్తిగా అంగవైకల్యం ఉంటూ సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి మాత్రమే ఈ అవకాశం ఉందన్నారు. మే 5, 6, 7 తేదీల్లో మాత్రమే ఎలక్షన్ సభ్యులు సమక్షంలో ఓటు వేయిస్తామన్నారు. అలాగే చెవుడు, మూగ వారంతా నేరుగా పోలింగ్ బూత్‌కు వచ్చి ఓటు వేయాలన్నారు. ఓటు వేసేటపుడు మైక్రో అబ్జర్వరు, సీవో, ఓపీవో, బీఎల్‌వో, ఏజెంట్, వీడియోగ్రాఫర్ సమక్షంలోనే పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉందన్నారు. సమావేశంలో గార, శ్రీకాకుళం తహసీల్దార్లు బి.వి.రాణి, శ్రీనివాస్, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 40 కుటుంబాలు



పార్టీలో చేరినవారితో చైర్మన్ లక్ష్మణరావు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సంక్షేమ, అభివృద్ధి పాలనను చూసి పొందూరు మండలం తుంగపేటకు చెందిన 40 కుటుంబాలు కాళింగ కార్పొరేషన్ చైర్మన్ దుంపల రామారావు (లక్ష్మణరావు), తమ్మినేని మురళి కృష్ణ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. శ్రీకాకుళం నగరంలోని కార్పొరేషన్ చైర్మన్ ఇంటి వద్ద శనివారం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వ్యక్తులు మాట్లాడుతూ.. స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమదాలవలస నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అలాగే విద్య, వైద్యానికి పెద్దపీట వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వేసిందన్నారు. కార్పొరేషన్ చైర్మన్ రామారావు మాట్లాడుతూ.. తమ్మినేని సీతారాం గెలుపులో మీరంతా కీలకపాత్ర పోషించాలని కోరారు. పార్టీలో చేరినవారిలో కూన అశోక్‌కుమార్ (లాయర్), కూన వెంకటరావు, కూన సుదీర్, పైడి వైకుంఠరావు, కూన అమ్మాజీరావు, కూన ఉపేంద్ర, కూన పాపారావు, కూన సన్యాసిరావు, చాపర వెంకటరావు పైడి వెంకటరమణ, పైడి గోపి, పేడాడ రామినాయుడు, బొడ్డెపల్లి సతీష్ కూన రామన్న, కూన జనార్ధనరావు, కూన సత్తిబాబు తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: మండలంలోని మరువాడ పంచాయతీ జీరుకొవ్వాడ గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు బంగారి, రాము, సంతోష్, క్రాంతి, అప్పల సూరమ్మ, సున్నపల్లి పోలీస్‌తోపాటు 20 కుటుంబాలకు చెందినవారు వైఎస్సార్‌సీపీలో శనివారం చేరారు. వీరికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మరువాడ సర్పంచ్ జక్కంపూడి అచ్చిరాజు, ఎంపీటీసీ ఉప్పాడ అప్పన్న, గ్రామ నాయకులు పిల్ల తాత, జక్కంపూడి బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: వేసవి దృష్ట్యా గ్రామాల్లోని ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎక్కడిక్కడ చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని జే.ఆర్.పురం లగేజీ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. జే.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, గ్రామ నాయకులు రాయపురెడ్డి భుజంగరావు, పచ్చిగుళ్ల సాయిరాం, దన్నాన సీతారాం, పిన్నింటి సత్యంనాయుడు పాల్గొన్నారు.

వివాదాలకు దూరంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌ఐ గణేష్

శ్రీకాకుళం క్రైమ్: ఎన్నికల వేళ ప్రజలు సంయమనం పాటించి వివాదాలకు దూరంగా ఉండాలని ఒకటో పట్టణ ఎస్‌ఐ బలివాడ గణేష్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో నగరంలోని కొత్తపేట ప్రజలతో శనివారం రాత్రి అవగాహనా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం, లెక్కకు మించిన నగదు, గంజాయి, సారా, ఇతర మత్తుపదార్థాలు విక్రయించరాదని, అర్ధరాత్రివేళ నివాసగృహాలవారికి అంతరాయం కలిగించేలా ప్రవర్తించరాదని, అపరిచిత వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారమందించాలని సూచించారు. 100 కు లేదా 6309990842 నంబర్లకు డయల్ చేయాలన్నారు.

టీడీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి



ఎన్నికల ప్రచారంలో ధర్మాన సుశ్రీ

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. శివరామ్‌నగర్ కాలనీ, తిలక్‌నగర్ కాలనీ, ఎస్‌బీఐ స్టాఫ్ కాలలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు. రామ్‌మనోహర్‌నాయుడు సతీమణి ధర్మాన సుశ్రీ కూడా సంతోషిమాత ఆలయం ప్రాంతంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

సజావుగా ఎన్నికలకు సహకరించాలి



మాట్లాడుతున్న సీఐ సన్యాసినాయుడు

గార: ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని శ్రీకాకుళం రూరల్ సీఐ సన్యాసినాయుడు అన్నారు. అంపోలు గ్రామస్తులతో ఎన్నికల నిబంధనలపై శనివారం రాత్రి సమావేశమయ్యారు. సీఐ మాట్లాడుతూ.. ప్రచారాలు జరుగుతున్న సమయంలో గొడవలు పడకుండా ఉండాలని, మద్యం మత్తులో అల్లర్లు చేయరాదని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఎస్‌ఐ కె.కృష్ణప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎస్‌ఎంపురంలో చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని పోలీసులతో కలిసి ఆర్‌ఐ మధుప్రియ శనివారం పరిశీలించారు. ఇప్పటికే పలుమార్లు నిర్మాణాన్ని ఆపాలని సూచించామని, ఈ నిర్మాణం పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. ఆర్డీఓ సీహెచ్ రంగయ్య, తహసీల్దార్ వి.శ్యాం కుమార్ ఆదేశాల మేరకు స్థల పరిశీలిన చేసినట్లు ఆర్‌ఐ తెలిపారు. ఇది ప్రభుత్వ స్థలంగా గుర్తించామన్నారు. 1985లో ఎస్ఎంపురం ఏపీ గురుకుల పాఠశాలలకు సర్వే నంబర్ 635/2లో 40 ఎకరాలను ప్రభుత్వ కేటాయించిందన్నారు. ప్రస్తుతం ఈ స్థలంలో అక్రమ నిర్మాణాలు జరగుతున్నట్లు రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులకు ప్రిన్సిపాల్ శివప్రసాద్ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా స్థలాన్ని రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. నిర్మాణం ఆగకపోవటంతో అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికలు పూర్తయ్యేవరకు నిర్మాణ పనులు ఆపకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఘనంగా ఉత్సవ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం



శోభాయాత్రలో ఉత్సవమూర్తులు

అరసవల్లి: అరసవల్లి బొంపాడవీధిలోని రామమందిరంలో నూతన ఉత్సవవిగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. అర్చకులు నేతేటి రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలు, మంగళ ధ్వనుల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉత్సవమూర్తుల దాతలు తెలుగు శ్రీనివాసరావు దంపతులచే తొలి పూజలు, ప్రతిష్టాపన పూజలను జరిపించారు. అలాగే ప్రతిష్టాంగ శోభాయాత్ర కార్యక్రమాన్ని కూడా గ్రామ పురవీధుల్లో చేపట్టారు. ఉత్సవమూర్తులను శ్వేత అశ్వవాహనంలో తిరువీధిగా నిర్వహించగా, ఒష్టం (ఒంటె) వాహనాల ఊరేగింపుతో పాటు కోలాటం, ఒడిశా వారి శంఖధ్వని, తప్పెటగుళ్ల తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. రెండు రోజులు నిర్వహించిన వైదిక కార్యక్రమంలో ఆలయ కమిటీ ముఖ్యులు శిమ్మ సూర్యనారాయణ పాల్గొన్నారు.

అపూర్వ కలయిక



ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం పట్టణంలోని ట్రెనింగ్ స్కూల్‌లో (ప్రభుత్వ ఉన్నత పాఠశాల) 1975–78 విద్యా సంవత్సరాల్లో చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం శుక్రవారం రాత్రి ఒక ప్రైవేటు హోటల్ జరిగింది. చాలా రోజుల తరువాత అందరూ ఒకచోటు కలుసుకోవడంతో ఆనందంతో గడిపారు. ఈసందర్భంగా తమ మిత్రుడు ఇటీవల సికింద్రాబాద్ సివిల్స్ కోర్టు జిల్లా న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టిన చుందూరి అప్పల నర్సింహమూర్తి దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ యూనియన్ బ్యాంకు మేనేజర్ డి.గిరి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

'కులదూషణ తగదు'



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణయాదవ్

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఇటీవల వెలమకుల సామాజిక వర్గానికి చెందిన వానవానిపేట టీడీపీ సానుభూతిపరులు అప్పలరాజుతో జరిగిన సంభాషణలో మాజీ ఎంపీపీ గొండు జగపతి ఒక కులాన్ని కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు సరికాదని యాదవ కుల సంఘ అధ్యక్షులు గద్దబోయిన కృష్ణారావు మండిపడ్డారు. శ్రీకాకుళంలోని ఓ ప్రవేటు ఫంక్షన్ హాల్‌లో యాదవ సామాజిక వర్గ ప్రతినిధులతో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.గొండు జగపతి యాదవ కుల సామాజిక వర్గాన్ని, కులవృత్తిని జీవన విధానాన్ని అపహాస్యం చేస్తూ మాట్లాడిన తీరు చాలా బాధాకరమన్నారు. బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా, ప్రస్తుత శ్రీకాకుళం నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తండ్రిగా ఉన్న జగపతి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. తక్షణమే జిల్లావ్యాప్తంగా ఉన్న యాదవ కుల సామాజిక వర్గ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పి ఎన్నికల ప్రచారానికి రావాలని వారి డిమాండ్ చేశారు. జిల్లా జనాభాలో నాలుగో స్థానంలో ఉన్న తమకు క్షమాపణ చెప్పకుంటే మీ నాయకత్వాన్ని అంగీకరించేది లేదన్నారు. యాదవ కుల సంఘ నాయకులు, యాదవ కుల పెద్దలు బాగు దశరథ యాదవ్, బూర పాపారావు, గురు రవి, నక్క దేవానంద్, సెనగల శ్యాంసుందర్, పాలిన జగదీష్, బొట్ట చంద్, కరగాన రాజారావు, పల్లా శ్రీరాములు, కలగ పాపి, కలగ వెంకటబాబు, బొట్ట మురళి ఉన్నారు.